RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 37 పేజీలు - 08 ఆదివారం 04 జనవరి 2026

## బిసి కులాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### - మండలిలో సభ్యులకు మంత్రి పొన్నం హామీ

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :**కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాల అభివృద్ధికి కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వివిధ వెనుకబడిన కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని, భూములు కూడా కేటాయించామని మండలిలో ప్రశ్నలకు సమాధానంగా తెలిపారు. గత ప్రభుత్వం కుల సంఘాలకు చేసిందేమీ లేదన్నారు. తమ సర్కారు సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని.. అధికార, రాజకీయ పదవుల్లో ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. త్వరలో అన్ని కార్పొరేషన్లను బలోపేతం చేస్తామని తెలిపారు. వెనుకబడినవర్గాల నైపుణ్యాభివృద్ధి పథకం తీసుకొస్తామని వెల్లడించారు. శాసనమండలిలో శుక్రవారం సభ్యులు వివిధ సమస్యలపై గళమెత్తారు. తొలుత ప్రశ్నోత్తరాల సమయం, అనంతరం ప్రత్యేక ప్రస్తావనలు.. ఆ తర్వాత వినతులు ఇచ్చేందుకు కూడా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అవకాశం ఇచ్చారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ ఏడాది బ్జడెట్లో బీసీ కార్పొరేషన్ భవనాలకు నిధులు కేటాయించాలని భారాస మండలిపక్ష నేత మధుసూదనాచారి కోరారు.

## కొండగట్టు అంజన్న..

# నా ప్రాణదాత

- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధి పనులకు పవన్ కళ్యాణ్ శంకుస్థాపన



**తొలి అక్షరం/జగిత్యాల,జనవరి 03 :** కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రూ.35.19 కోట్ల తితిదే నిధులతో భక్తుల వసతి కోసం 96 గదుల ధర్మశాల, దీక్ష విరమణ మండప నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడారు. అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నామంటే దేవుడి దయ ఉండాలి. కొండగట్టు నాకు పునర్జన్మనిచ్చింది. గతంలో జరిగిన విద్యుత్ ప్రమాదం నుంచి నేను ఎలా మిగతా2లో...

## కృష్ణానది ప్రాజెక్టులపై

# ప్రజలకు వాస్తవాలు తెలియాలి

- సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్
- సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ..?
- పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి
- శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :** కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంలో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళు -నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మిగతా2లో...



## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం

**తొలి అక్షరం/రాయపూర్,జనవరి 03:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మిగతా2లో...

## బిఆర్ఎస్ హయాంలో ఎపి కృష్ణాజలాల

# జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టిఎంసిల నీరు తరలించుకుపోయిన ఎపి
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బిఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సిఎం కెసిఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :** బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి మిగతా2లో...



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. మిగతా2లో...

## పేదలకు అండగా నిలవడమే

# సర్కార్ లక్ష్యం

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి




**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :**పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు మిగతా2లో...

## ఆనాడు విపక్షంలో అన్నదేమి..

# ఇప్పుడు చేస్తున్నదేమిట..?

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా..?
- నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నిం చారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. మిగతా2లో...

## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

- ఆయుధాలు,
- డబ్బును అప్పగించిన మావోయిస్టులు
- డిజిపి శివధర్ రెడ్డి ముందు లొంగుబాట



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :** మావోయిస్టుల లొంగుబాటు కొనసాగింది. మరికొందరు అగ్రనేతలు లొంగుబాటు పట్టారు. అగ్రనేత బర్సే సుక్కా అలియాస్ దేవా, తెలంగాణకు చెందిన రాజిరెడ్డి అతని భార్యతో పాటు 20 మంది మిగతా2లో...





## హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

### - ఏపీ బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :** డ్రగ్స్ కేసులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు అరెస్ట్ కావడం సంచలనం సృష్టిస్తోంది. కడప జిల్లా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్ రెడ్డిని తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తీసుకుంటుండగా అతడు పట్టుబడినట్లు మిగతా2లో...

## కూనంనేనివి దివాళాకోరు

# రాజకీయం

- మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు
- ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :**మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళా కోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దుర దృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై, దేశాభి వృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ

మిగతా2లో...

# బిఆర్ఎస్ హయాంలో ఏపి కృష్ణాజలాల జలదోపిడీ

(మొదటి పేజీ తరువాయి)

అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది. జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు‘ అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి. సభకు వచ్చి కేసీఆర్ దగ్గర ఉన్న సమాచారం ప్రభుత్వానికి ఇస్తారనుకున్నామని.. కానీ అసెంబ్లీకి ఎందుకు రావట్లేదో కారణం చెప్పాలని నిలదీశారు. కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నామని తెలిపారు. కృష్ణానీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై మరో రోజు చర్చ పెట్టాలని అనుకున్నామని చెప్పారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి ఎందుకు రావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. సభకు వచ్చి కేసీఆర్ అనుభవాలు తమతో పంచుకోవాలని తాను పదేపదే ఆయన్ను కోరుతున్నామని అన్నారు. గతంలో మాజీ మంత్రి జానారెడ్డి, మల్లు భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించాలని తాము కోరామని తెలిపారు. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు.

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

## మావోయిస్ట్ అగ్రనేత బర్సే సుక్కా లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

సభ్యులు భారీగా ఆయుధాలు, నగదు అప్పగించి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. నిన్ననే లొంగిపోగా.. ఆ వివరాలను డీజీపీ శనివారం మీడియాకు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ గెరిల్లా ఆర్మీ చీఫ్‌గా దేవా పని చేస్తున్నారు. లొంగిపోయిన వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలను, రూ. 20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. హెలికాప్టర్లను కూల్చేందుకు వాడే సామగ్రి కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ లొంగుబాటు పీఎల్‌జీఏకు భారీ దెబ్బగా భావిస్తున్నట్లు చెప్పారు. దేవా.. హిడ్మా సొంత గ్రామానికి చెందిన వాడు. ఎన్ఐఏ నుంచి దేవాపై రూ.75లక్షల రివార్డు ఉంది. ఆవులం సోమా, భేమే, సుశీల, వేముల రాజు, నందయ్యా, మంకు, అండా, తెలంగాణ స్టేట్ కమిటీ సభ్యురాలు అడ్లూరి ఈశ్వరి లొంగిపోయినవారిలో ఉన్నారు. 2 పెణ, యూఎస్ఏ తయారీ కోల్ట్ ఆయుధంతో వచ్చారు. ఇజ్రాయెల్ దేశంలో తయారు చేసిన టవర్ ఆయధం కూడా ఉంది. ఎనిమిది ఏకే 47 గన్స్ స్వాదీనం చేసుకున్నాం. 8, నాలుగు బ్యారేల్ గ్రానైడ్ లాంచర్స్ ఆయుధాలను సమర్పించారు.

హెలికాప్టర్‌ను సైతం కూల్చే భారీ ఆయుధం సైతం తీసుకు వచ్చారు. పీఎల్‌జీఏ బెటాలియన్‌లో 400 మంది సభ్యులు ఉండగా.. ప్రస్తుతం 66 మంది మాత్రమే మిగిలారు. పీఎల్‌జీఏ పూర్తిగా క్షీణించింది. తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా కిష్టంపేట్‌కు చెందిన రాజిరెడ్డి లొంగుబాటుతో ఇంకా రాష్ట్రానికి చెందిన ఒక్కరు మాత్రమే స్టేట్ కమిటీలో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో మావోయిస్టులు ఆత్మ సమర్పణ చేసుకున్నారు. డివిజన్ సభ్యులకు రూ.5లక్షలు, ఏరియా సభ్యులకు రూ.4లక్షలు, తక్షణ సాయం కింద ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున ఇస్తాం. ఇప్పటి వరకు తెలంగాణలో 576 మంది మావోయిస్టులు లొంగిపోయారు. కోరుతున్నాం అని డీజీపీ తెలిపారు.

# కొండగట్టు అంజన్న ..నా ప్రాణదాత

(మొదటి పేజీ తరువాయి)

బయటపడ్డానో ఇప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. కొండగట్టు అంజన్నే నన్ను కాపాడారు. దీక్ష విరమణకు మండపం, సత్రం కావాలని గతంలో నన్ను కోరారు. తితిదే సభ్యులు, తెలంగాణ నాయకులు అందరి సమష్టి కృషితోనే ఇది సాధ్యమైంది‘ అని అన్నారు. కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

# హైదరాబాద్‌లో డ్రగ్స్ కలకలం

(మొదటి పేజీ తరువాయి)

తెలుస్తోంది.వివరాల్లోకి వెళితే, నానక్‌రామ్‌గూడ ప్రాంతంలో డ్రగ్స్ పార్టీ జరుగుతోందన్న సమాచారంతో తెలంగాణ పోలీసుల ప్రత్యేక విభాగమైన ‘ఈగల్ టీం‘ ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో సుధీర్ రెడ్డి డ్రగ్స్ తీసుకుంటుండగా పట్టుబడినట్లు సమాచారం. వెంటనే అతనికి అక్కడికక్కడే డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు చేయగా, ఫలితం పాజిటివ్‌గా వచ్చింది. దీంతో పోలీసులు సుధీర్ రెడ్డిని అరెస్ట్ చేశారు.అరెస్ట్ అనంతరం అతడిని నార్సింగి పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తోంది. సుధీర్ రెడ్డిని డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. సుధీర్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు. గతంలో ఆయన టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు.

# ఆనాడు విపక్షంలో అన్నదేమిా.. ఇప్పుడు చేస్తున్నదేమిటి..?

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు.రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు గత పాలకులు పదేళ్లు కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి.పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మం జూరు చేశామని అన్నారు గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నా యని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌర వానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.

# సేంద్రియ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం: మంత్రి తుమ్మల

**తొలి అక్షరం/హైదరాబాద్,జనవరి 03 :** రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయానికి సముచిత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వివరించారు. మండలిలో ఆయన ప్రశ్నరలకు సమాధానం ఇస్తూ..కేంద్రం సైతం ఈ సేద్యాన్ని ప్రోత్సహించేందుకు పలు పథకాలు తీసుకొచ్చిందని.. అయితే, గత భారాస సర్కారు హయాంలో కేంద్ర పథకాలను రాష్ట్రంలో అమలు చేయకపోవడం వల్ల తెలంగాణలో సేంద్రియ సాగు సరిగా జరగలేదన్నారు. భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం కింద గత సంవత్సరం రూ.95 కోట్లు చెల్లించామని, ఈ సారి పరిహారాన్ని త్వరలో రైతుల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. రాష్ట్రంలో యాప్ ద్వారా రైతులందరికీ యూరియా సక్రమంగా అందుతోందని తుమ్మల వివరించారు. యాప్ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోళ్లు విజయవంతమయ్యాయని, అదే తరహాలో యూరియాకూ యాప్ తెచ్చామన్నారు. భారాస సభ్యులు దాసోజు శ్రవణ్‌కుమార్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ మేరకు బదులిచ్చారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకం

● అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకమని అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని శనివారం మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి సర్పంచ్ సునీత వీరారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని, విద్యా ద్వారానే మహిళా లోకానికి విముక్తి అని బలంగా నమ్మి, దేశంలోనే మొట్ట మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన ఘనత సావిత్రిబాయి పూలేకు మాత్రమే దక్కిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యాకుబ్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గీత, సుమన్, రంజాన్, కృష్ణ, భాగ్యలక్ష్మి, కవిత, హేమలత, మహేందర్,రమాదేవి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# దేవుని గుట్ట వద్ద వైభవంగా స్వామివారి కళ్యాణ ఏర్పాట్లు

● మట్టి తోలకం పనులను ప్రారంభించిన సర్పంచ్ యాసం సంధ్య రమేష్

● సంక్రాంతి వేడుకలకు ముస్తాబవుతున్న నైనాల - భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో చదును పనులు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 3:** నెల్లికుదురు, మండల కేంద్రంలోని నైనాల గ్రామ సమీపంలో వెలసిన దేవుని గుట్ట వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమవుతోంది. శనివారం నాడు కళ్యాణ మంటపం పరిసరాలను శుభ్రం చేసి, మట్టితో చదును చేసే పనులను గ్రామ సర్పంచ్ యాసం సంధ్య రమేష్, ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు.భక్తుల సౌకర్యమే పరమావధి – సర్పంచ్ సంధ్య రమేష్:ఈ సందర్భంగా సర్పంచ్ యాసం సంధ్య రమేష్ మాట్లాడుతూ.. "గ్రామ ప్రజల ఆరాధ్య దైవం దేవుని గుట్ట వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం మన గ్రామానికి అత్యంత ప్రతిష్టాత్మకమైనది. ఏటా సంక్రాంతి పర్వదినాన జరిగే ఈ వైభవానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తారు. వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కళ్యాణ మంటపం చుట్టూ ఉన్న పిచ్చిమొక్కలను తొలగించి, ఆ ప్రాంతాన్ని మట్టితో చదును చేసి సుందరీకరిస్తున్నాం. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడం మా బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు.దాతల **ఉదారతపై ప్రశంసలు:**గ్రామ అభివృద్ధి మరియు దైవ కార్యాల పట్ల మక్కువతో ఈ పనులకు తమ వంతు సహాయం అందించిన దాతలను సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. **మట్టి దాత:** ఉపసర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ గౌడ్ **జేజదీ దాత:** బండారి కరుణాకర్ **ట్రాక్టర్ దాతలు:** ఆకుల యాకయ్య (1వ వార్డు సభ్యులు), దాసరి యాకయ్య, ఆకుల అనిల్, ఆకుల వెంకటేష్. ఈ సేవా కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న దాతలకు, వారి కుటుంబ సభ్యులకు ఆ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.పాల్గొన్న ముఖ్యులు:ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏర్పుల శృతి సురేష్, ఆవుల సాయిమల్లు, బత్తిని అజయ్, ఆకుల సురేష్, విక్కీ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# చిర్ర యాకాంతం నేతృత్వంలో బ్రాహ్మణకొత్తపల్లికి అభివృద్ధి దిశ

## సైడ్ కాలువల పూడికతీత పనులతో పారిశుద్ధ్యానికి కొత్త ఊపిరి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 3:** నెల్లికుదురు మండల కేంద్రంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సైడ్ కాలువల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ డా. చిర్ర యాకాంతం నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ పరిశుభ్రతకు కీలకంగా మారనుంది. ఈ సందర్భంగా సర్పంచ్ డా. చిర్ర యాకాంతం మాట్లాడుతూ, గ్రామంలో వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లక్ష్యంగానే కాలువల పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి అనేది కేవలం మాటల్లో కాకుండా పనుల్లో కనిపించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి వీధిలో నీటి పారుదల సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, పరిశుభ్రతే ఆరోగ్యకరమైన గ్రామానికి పునాది అని చెప్పారు. గ్రామస్తులు అందరూ సహకరిస్తే బ్రాహ్మణకొత్తపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జెల్ల పరుషరములు, బొమ్మనబోయిన స్వరూపవీరన్న, పిడుగు అనంత, బొల్లు మురళి పాల్గొన్నారు. మాజీ సర్పంచులు చింతకుంట్ల యాకయ్య, మాదగని సోమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ జెల్ల సోమయ్య, పంచాయితీ కార్యదర్శి శరత్ కుమార్‌తో పాటు గ్రామస్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొర్రూర్ 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశం

● 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో...



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఉత్సాహంగా జరిగింది. టిపిసిసి ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి మరియు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఈ సమావేశాన్ని నిర్వహించారు. 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బిజ్జాల మాధవి అనిల్,మాట్లాడుతూ. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించడమే ధ్యేయంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. చేతి గుర్తుకే ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో విజయతీరాలకు చేర్చాలని నాయకులు వార్డు ప్రజలను కోరారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించండి. అభివృద్ధి కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయండి. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు తొర్రూర్ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్,మేకల కుమార్,పెద్దగాని సోమయ్య,బాపురెడ్డి,ముత్తినేని సోమేశ్వరరావు,డాక్టర్ సోమేశ్వరరావు,విజయపాల్ రెడ్డి, రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి,మూల శ్రీనివాస్,బసన్న బోయిన రాజేష్,బసన్న బోయిన మహేష్,ధరావత్ సోమన్న,గజానంద్ తదితరులు పాల్గొన్నారు

# మహాత్మ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆపద్బాంధవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి 3:** మండలంలోని కన్నెకల్ గ్రామంలో ఆపద్బాంధవు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. దేశానికి తొలి మహిళా అధ్యాపకురాలు మహాత్మా సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహనీయులకు నివాళులర్పిస్తూ రక్తదాన కార్యక్రమం నిర్మించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. నల్గొండకు చెందిన రక్ష బ్లడ్ సెంటర్ వారు రక్తదానం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ సర్నాల నాగరాజు మాట్లాడుతూ నేటి యువత ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం ఇలాంటి మంచి కార్యక్రమాలకు తలపెట్టే యువతకు నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యుల సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏఏ పిసి చైర్మన్ మారేపల్లి లక్ష్మి రెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాటేపల్లి కొండల్ వార్డ్ సభ్యులు అఖిల్ రెడ్డి, ఫౌండేషన్ అధ్యక్షులు పంజాల శశికుమార్ ఉపాధ్యక్షులు గణేష్ సభ్యులు బంధారపు నరేష్ గంటెకంపు తేజ కొండేటి నవీన్ పగిడిమర్రి హరి కాటేపల్లి మల్లేష్ స్వర్ణాల రమణ రమేష్ రంజిత్ వర్ధన్ మణి సాయి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ ప్రజల గొంతు ఢిల్లీకి జాతీయ ఎస్టీ కమిషన్ ఎదుట ప్రజా సమస్యలపై గళమెత్తిన వరిపల్లి అనిల్ కుమార్

● చెరువుల అక్రమ కబ్జాలు, గ్రామీణ రవాణా దుస్థితిపై సీరియస్‌గా స్పందించిన కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 3:** మహబూబాబాద్ జిల్లాలోని పేద, గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత కీలక సమస్యలను జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్ గారి దృష్టికి తీసుకెళ్లినట్లు రాష్ట్ర యువ నాయకుడు వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ గ్రామానా చెరువులు, కుంటలు అక్రమ కబ్జాల బారిన పడుతూ ప్రజల జీవనాధారమైన నీటి వనరులు అంతరించిపోతున్నాయని కమిషన్ సభ్యులకు వివరించినట్లు చెప్పారు. నీటి వనరుల నాశనం వల్ల వ్యవసాయం, పశుపోషణ, ఉపాధి అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని, భవిష్యత్ తరాలకు తాగునీటి కొరత ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల విద్యార్థులు, వృద్ధులు, రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైద్యం, విద్య, ప్రభుత్వ సేవలు అందని పరిస్థితి ఏర్పడి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనం మరింత పెరుగుతోందని స్పష్టం చేశారు. ఈ అక్రమ కబ్జాలు కేవలం ప్రజల జీవన విధానానికే కాదు, పర్యావరణ సమతుల్యతకు కూడా తీవ్రమైన ముప్పుగా మారుతున్నాయని పేర్కొంటూ, తక్షణమే సమగ్ర చర్యలు తీసుకోవాలని హుస్సేన్ నాయక్ గారిని కోరినట్లు వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. దీనిపై స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు శ్రీ హుస్సేన్ నాయక్ గారు సమస్యల తీవ్రతను గుర్తించి, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అక్రమ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామీణ ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని వరిపల్లి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

# కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 3:** రామన్నపేట ఎంఈఓ గవ్వ. జ్యోతి నీ యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సన్మానించడం జరిగింది. యాదాద్రి జిల్లా డీఈవో సత్యనారాయణ రామన్నపేట ఎంఈఓ గవ్వ జ్యోతి కి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపినారు

# తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్‌కు కృతజ్ఞతలు

- బొడ్డుపల్లి లింగయ్యకాంగ్రెస్ పార్టీ నాయకులుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 3:** ఈరోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ప్రస్తావన అంశాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన అంశాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్ దృష్టికి తీసుకురావడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర ప్రభుత్వం నిజమైన ఉద్యమకారుల గుర్తించడానికి కమిటీ వేసి వారిని గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని 250 చదరపు గజాల స్థలంతో పాటు 25 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని తెలిపినారు

# భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న



**తొలి అక్షరం/మాడుగులపల్లి/జనవరి 3:** మాడుగులపల్లి సీత్య తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాంకుడోత్ శ్రీను నాయక్ మాతృమూర్తి జీజా శనివారం అనారోగ్యంతో మరణించారు. సర్పంచ్ రాయరపు ఉమారాణి వెంకన్న మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించి అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ సైదా, వార్డ్ మెంబర్లు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బండి ఆత్మకూరులో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

● ఐదుగురు ఉపాధ్యాయులకు 'ఆపస్' సన్మానం




**తొలి అక్షరం/బండి ఆత్మకూరు :** మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ భవనంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా కార్యదర్శులు ప్రవీణ్ కుమార్, భూపాల్ రెడ్డి సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎంఈఓలు యశోద, మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం, విద్యా రంగంలో విశేష సేవలు అందించిన ఐదుగురు మహిళా ఉపాధ్యాయులు ఎస్. శైలజ, కె. మహేశ్వరి, సులోచనమ్మ, కౌసల్య, సావిత్రిలను ఘనంగా సన్మానించారు. 'ఆపస్' మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం. శ్రీనివాసులు, కె. శ్రీనివాసులు, జిల్లా మహిళా కార్యదర్శి దాక్షాయిని,ఆర్థిక కార్యదర్శి నాగపుల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రద్ధాంజలి



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 3:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శనివారం సీపీఎం కేంద్ర కమిటి మాజీ సభ్యులు, శాసనమండలి మాజీ సభ్యులు చెరుపల్లి సీతారాములు సమీప బంధువు మిరియాల రామచంద్రం మరణించగా పరామర్శించి శ్రద్ధాంజలి గట్టించారు, ఆయన వెంట మాజీ సర్పంచ్ మిరియాల భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి,బడుగు రమేష్, భారత మృత్యుంజయ తదితరులు ఉన్నారు.

# లోప భూష్టముగా ఓటర్ల లిస్టు

**వార్డుకు ఓటర్లకు సంబంధమే లేకుండా ఓటర్ లిస్టు**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 3:** ఓటర్ల లిస్టు లోప భూయిష్టంగా ఉందని వార్డుకు ఓటర్లకు సంబంధం లేకుండా ఓటర్ లిస్ట్ ఉందని తక్షణమే సవరించాలని సిపిఐ పార్టీ పురపాలక సంఘ మాజీ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు.తప్పులు తడకగా పురపాలక సంఘ ఓటర్ల ముసాయిదా జాబితాపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మెరుపు నిరసన ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని ఓటర్ లిస్టు వార్డుకు, ఓటర్లకు సంబంధం లేకుండా ఉందని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు 50 శాతం వార్డు పరిధిలో మిగిలిన 50% పురపాలక సంఘ అంత ఓట్లను వెతుక్కోవలసిన దుస్థితి తక్షణమే ఓటర్ లిస్టును సవరణ చేసి అవార్డు ఓటర్లను అవార్డుకు వర్తించే విధంగా ఓటర్ లిస్టును సరిచేయాలని కోరారు.ఈ ఆందోళనలో సిపిఐ పట్నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, తండా సందీప్, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, జలగం ప్రవీణ్, చిదిరాల జ్ఞానేశ్వర్, తోట రాజకుమారి, మంద శంకర్, నాంచారి దాసు, ఆలేటి మహేష్, ఎర్రోజు పద్మ, అల్లి వేణుగోపాల్ రెడ్డి, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, గార రవిచంద్రబోస్, తండ శ్రీనాథ్, బల్లెం శ్రీకాంత్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ ఏడు నూతల హైస్కూల్లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు




**తొలి అక్షరం/కొడగండ్ల జనవరి 3:** మండలంలోని జెడ్పిహెచ్ఎస్ ఏడు నూతల హైస్కూల్లో సోమారపు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులతో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది . సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి , ఆధునిక భారత మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మరియు మహిళల కోసం మొదటి పాఠశాలను స్థాపించిన సంఘ సంస్కర్త అని, ప్రతి ఒక మహిళ కూడా తనను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని , విద్యార్థులు ముఖ్యంగా ఆడపిల్లలు అన్ని రంగాలలో రాణించాలని నేడు మీరు చదువుకుంటున్నారంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అని విద్యార్థులకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు సోమారపు పరుశరాములు ,అంబేద్కర్ యూత్ కమిటీ ఉపాధ్యక్షులు రామిండ్ల నరేందర్ ,అంబేద్కర్ యూత్ సభ్యులు మచ్చ సురేష్ ,అంబేద్కర్ యూత్ సోషల్ మీడియా సహోదరులు బాస్కుల మారుతి , రామిండ్ల ప్రవీణ్ , రామిండ్ల సన్నీ, మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వెల్లంకి గ్రామంపై ఎమ్మెల్యే వేముల ప్రత్యేక దృష్టి

**• ఎమ్మెల్యే వేముల వీరేశంకు కృతజ్ఞతలు: మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి**





**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 3:** వెల్లంకి-గుండ్రంపల్లి బీటీ రోడ్డుకు సుమారు 2 కోట్ల రూపాయలు మంజూరు చేసి టెండర్లు పూర్తి కావడానికి కృషి చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి వెల్లంకి మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.గుంతలుగా మారి అధ్వానంగా తయారై ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడంతో విషయం ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీసుకెళ్లడంతో ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించారు. ఆ రోడ్డుకు టెండర్లు పూర్తి కావడంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి కృతజ్ఞతలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతి

**• సందర్భంగా పల్లివాడ గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించిన కంభంపాటి శ్రీనివాసులు గౌడ్‌సర్పంచ్ పల్లి వాడ**



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 3:** రామన్నపేట మండలం పల్లివాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కామినేని వారి సహకారంతో గ్రామంలో హెల్త్ క్యాంప్ నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని ఆమె స్త్రీ విద్య కోసం పోరాటం చేసిన గొప్ప మహిళ అని కుల వివక్షత కోసం పోరాటం చేసిన మహిళని అలాంటి మహనీయురాలి జన్మదినం సందర్భంగా గ్రామంలో ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని ప్రతి గ్రామ పౌరుడు ఆరోగ్యంగా ఉండాలని మండలంలో పల్లివాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కామినేని వారి సహకారంతో గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్త్రీ వైద్య నిపుణురాలు ఆర్థోపెడిక్ డాక్టర్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సహకారంతో సుమారు 100 మంది గ్రామస్తులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించడం జరిగినది వారికి ఎలాంటి సమస్యలున్న వారికి ఉచితంగా వైద్య సౌకర్యాలు కల్పిస్తామని కామినేని బృందం వారి వైద్యులు తెలపడం చాలా గొప్ప విషయమని గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటే గ్రామం ఆరోగ్య గ్రామంగా ఉంటుందని గ్రామ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు వారి పరిసరాల పరిశుభ్రతను నీటుగా ఉంచుకోవడం ద్వారా వివిధ రకాల పోషకాహార లోపాలకు గురికాకుండా ఉంటామని తెలిపినారు గ్రామంలో డిగ్రీ ఇంటర్ ఆపైన చదివిన వారికి రాబోయే రోజుల్లో గ్రంథాలయం ఏర్పాటు చేసి గ్రామంలో విద్యార్థులకు కావలసిన పరీక్షా మెటీరియల్ అందించి గ్రామంలో ఎక్కువ మంది ఉద్యోగస్తులను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామానికి సంబంధించిన వైద్యులు గ్రామ ఆశా వర్కర్స్ గ్రామ పెద్దలు మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు సర్పంచ్ కంభంపాటి శ్రీనివాసులు ఉప సర్పంచ్ పావురాల మచ్చ గిరి కంబాలపల్లి మధు గట్టు ఉపేందర్ కర్రె లావణ్య జనపాల కవిత గ్రామస్తులు కంకణాల రవీందర్ రెడ్డి మేకల లింగయ్య కర్రి శ్రీనివాస్ నాంపల్లి నరసింహ నాంపల్లి లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# కానిస్టేబుల్ నుంచి సీఐ వరకు.. గాదరి జానకి రామ్ 'ఖాకీ'ప్రస్థానం

**• సంకల్పమే ఆయుధం.. పట్టుదలే ఇంధనం**

**• విధుల నిర్వహణలో సిద్ధహస్తుడు..క్రమశిక్షణకు మారుపేరు**



బేగంపేట ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) గాదరి జానకి రామ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు), జనవరి3:** పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపిస్తున్నారు బేగంపేట ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) గాదరి జానకి రామ్.ఒక సాధారణ గ్రామంలో జన్మించి కానిస్టేబుల్ స్థాయి నుంచి నేడు రాజధానిలో కీలకమైన బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఆయన ఎదిగిన తీరు ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తోంది.**నేపథ్యం: పల్లెటూరి నుంచి పోలీస్ శాఖ వరకు:**సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామానికి చెందిన శాంతమ్మ, భద్రయ్య దంపతుల కుమారుడైన జానకి రామ్ ప్రాథమిక విద్యను తలసిగారంలో పూర్తి చేశారు.సూర్యాపేటలో ఇంటర్, నల్గొండలో డిగ్రీ పూర్తి చేసిన ఆయన చదువుపై ఉన్న మక్కువతో ఉద్యోగంలో ఉంటూనే 2007వ సంవత్సరం లో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి బీఏ పట్టా పొందారు.2003వ లోకానిస్టేబుల్‌గా అడుగుపెట్టిన ఆయన ప్రస్థానం అక్కడితో ఆగిపోలేదు. **అంచెలంచెలుగా ఎదుగుదల:**నిరంతర కృషితో 2008వ సంవత్సరంలో ఎస్సైగా ఎంపికై, 2011వ సంవత్సరంలో సంగారెడ్డి జిల్లా పుల్కల్‌లో శిక్షణ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం నల్గొండ జిల్లాలోని సూర్యాపేట టౌన్, చిట్యాల, చండూరు ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. 2019వ సంవత్సరం లో సీఐగా పదోన్నతి పొందిన జానకి రామ్, సీఐడీ విభాగంలోనూ తనదైన ముద్ర వేశారు.**రాజధానిలో కీలక బాధ్యతలు:**2024వ సంవత్సరంలో ఎన్నికల సమయంలో హైదరాబాద్‌కు బదిలీపై వచ్చిన ఆయన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా, స్పెషల్ బ్రాంచ్ సీఐగా పనిచేశారు.ప్రస్తుతం జూన్ 2025 నుంచి బేగంపేట ట్రాఫిక్ సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.**కీలక ప్రాంతాలపై పర్యవేక్షణ:** హార్ట్ ఆఫ్ ది సిటీగా పిలిచే బేగంపేటలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్పిఎస్) నుంచి బోయిన్‌పల్లి పికెట్ గ్రౌండ్ వరకు, అలాగే రసూల్‌పురా నుంచి బేగంపేట ఫ్లైఓవర్ వరకు అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణను ఆయన నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.**యువతకు సందేశం:** సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి, క్రమశిక్షణే పెట్టుబడిగా ఉన్నత స్థాయికి చేరిన జానకి రామ్ ప్రస్థానం ఖాకీ దుస్తులు ధరించాలని కలలుగనే యువతకు ఒక గొప్ప పాఠం.కష్టపడే తత్వం ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆయన నిరూపించారు.

# సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు చీన్యాతండా ఘన సత్కారం

**• నూతన సంవత్సర వేళ రాజకీయ గౌరవానికి ప్రతీకగా శాలువా సన్మానం**

**• తండా అభివృద్ధికి అండగా నిలిచే నాయకత్వానికి ఐక్య కృతజ్ఞతలు**





**తొలి అక్షరం/ఇనుగుర్తి జనవరి 3:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చీన్యాతండా గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రాజకీయంగా ప్రత్యేకమైన గౌరవ కార్యక్రమం నిర్వహించారు. చీన్యాతండా సర్పంచ్ జాటోత్ హరిచంద్ నాయక్ నేతృత్వంలో గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీకి శాలువాతో సన్మానం చేసి, పుష్పగుచ్ఛం అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తండా అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఆయన అందిస్తున్న నిరంతర సహకారానికి నాయకులు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ కవిత సురేందర్, వార్డు సభ్యులు అజ్మీరా లక్ష్మీ బావుసింగ్, గుగులోత్ బిచ్యా పాల్గొన్నారు. అలాగే జాటోత్ వెంకన్న, జరుపుల రమేష్, ఇస్లావత్ భంగ్యా, గుగులోత్ రవి, గుగులోత్ రాంజీ, భూక్యా కిషన్, భూక్యా ఈరు తదితర తండా నాయకులు హాజరై ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు.సన్మానానికి స్పందించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, చీన్యాతండా ప్రజల ఆప్యాయత తనకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తోందని అన్నారు. తండా అభివృద్ధి, మౌలిక వసతులు, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.

# లక్ష్మక్క పల్లి మరియు రేగుల తండాలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం



**తొలి అక్షరం/కొడకండ్ల జనవరి 3:** మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామంలో మరియు రేగుల తండా లో నేడు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు TPCC ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం లక్ష్మక్క పల్లి లో గ్రామ పార్టీ అధ్యక్షుడు జంపాల శ్రీనివాస్ మరియు రేగుల తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బిక్షపతి నాయక్ అధ్యక్షతనగా ఈ రెండు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సర్పంచ్& వార్డు మెంబర్ల గెలుపుకి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ,ధన్యవాదాలు తెలియజేస్తూ, గెలుపు ఓటములు సహజము అని ఎన్నికల్లో పోటీ చేసిన వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉన్నదని, కానీ కొంతమంది, కోవర్టు రాజకీయాలు చేయడం వల్ల ఈరోజు కొన్ని స్థానాలు ఓడిపోవడం జరిగింది, కోవర్టు రాజకీయాలు చేసిన వారిని పార్టీ పరంగా, చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉన్నదని, అలాగే రేపు జరగబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో తగినప్రణాళికలు చేసుకొని,ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదన్నారు. కష్టపడిన ప్రతి ఒక కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య ,కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్ ,AMC డైరెక్టర్ బత్తుల వెంకన్న ,సీనియర్ నాయకులు రమేష్ నాయక్, ప్రవిణ్.,నామల బిక్షపతి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సర్పంచ్ లు ఆదర్శవంతమైన పాలన అందించాలి

## గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రామ్మోహన్ గౌడ్,జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** జిల్లాలో నూతనంగా ఎన్నికైన గౌడ సర్పంచ్ లు ఆదర్శవంతమైన పాలన అందించి మిగతా వారందరికీ స్ఫూర్తిని ఇవ్వాలని గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు రాం మోహన్ గౌడ్,జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస గౌడ్ లు అన్నారు.గోపా జిల్లా శాఖ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ సౌజన్యంతో స్థానిక వికాస్ హైస్కూల్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లా స్థాయి నూతన ఎన్నికైన 15 మంది గౌడ సర్పంచులను ఒకే వేదిక పైకి ఆహ్వానించి శాలువలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గోపా ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తొర్రూర్ లో గౌడ సహకార పరపతి సంఘం,కౌండిన్య సహకార పరపతి సంఘం, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ మరియు కంఠమహేశ్వర సహకార పరపతి సంఘాల సమన్వయంతోటి ఈ ప్రాంతంలో పేద పిల్లల అభ్యున్నతికి పాటుపడుతున్నామని, విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ప్రతిభా పురస్కారాలు, వివిధ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమన్నారు. తాడిచెట్టుపై నుంచి పడి ఇబ్బందులు పడిన కుటుంబాలను సహాయం చేస్తూ, భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. గౌడ సర్పంచులను జిల్లా గోపా ఆధ్వర్యంలో సన్మానించుకోవడం సంతోషకరమన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికలలో గౌడ కులస్తులు గౌడ కులస్తులు సత్తా చాటాలని అన్నారు.తొర్రూరు డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ లంతా మన మూలాలను మరిచిపోకుండా ఒకరికొకరు పూర్తిస్థాయిలో సహకరించుకొని పార్టీలకతీతంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి ఒక్కరు పాపన్న సైనికుడుగా పని చేస్తే ఆయన ఆశయాలను నేరవేర్చుతామన్నారు. ఈ కార్యక్రమాన్ని తమ పాఠశాలలో జరుపుకునే విధంగా అవకాశం కల్పించిన గోపా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జనగాం జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్,రాయిపల్లి యాకయ్య గౌడ్ దేశానికి ప్రధాని, రాష్ట్రానికి సీఎం ఎలాగో గ్రామానికి సర్పంచ్ పదవి అంత కీలకమైందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చీకటి మొగిలి గౌడ్, బత్తిని వీరన్న గౌడ్, పులి నరసింహ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి కంకటి ముక్తేశ్వర్ గౌడ్, తొర్రూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి గంధసిరి కృష్ణ, మానుకోట డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవర్ధన్, గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షులు దికొండ శ్రీనివాస్ గౌడ్, కౌండిన్య సహకార పర్పస్ సంఘ అధ్యక్షులు నాగపురి అశోక్ గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షులు చీకటి అశోక్ గౌడ్, కంఠమహేశ్వర సహకార పర్పస్ సంఘ అధ్యక్షులు చీకటి రమేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ రమేష్ గౌడ్,గౌడ నాయకులు బిక్కి వెంకటేశ్వర్లు,బండి దీపక్ గౌడ్,చిరగాని రమేష్ గౌడ్, బిక్షం గౌడ్, బాలగాని నరసయ్య గౌడ్ కుంభం మహేష్ గౌడ్ , వెంకన్న గౌడ్, పనస ప్రవీణ్ గౌడ్, రావుల శోభన్ బాబు గౌడ్, చీకటి రమేష్ గౌడ్ ,కొండంవసుందర్ గౌడ్,, జనార్ధన్ గౌడ్, నగేష్ గౌడ్, జలగం రామ్మూర్తి గౌడ్, ఓం ప్రకాష్ గౌడ్, మోడెం సోమనర్సయ్య గౌడ్ బలగాని వెంకన్న గౌడ్ రావుల సదానందం గౌడ్, రావుల యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం కక్షసాధింపు చర్యలు: కొల్కురి నర్సింహ రెడ్డి ధ్వజం

## ఇందిరా పార్క్ వద్ద ఎగిసిన నిరసన జ్వాల.. ఫీల్డ్ అసిస్టెంట్ల ఉద్యోగ భద్రతకై ఐఎన్‌టియుసి గర్జన




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ జనవరి 3:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ (ఐఎన్‌టియుసి) ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు మరియు పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొల్కురి నర్సింహ రెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.ఈ సందర్భంగా కొల్కురి నర్సింహ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ భారత గతిని మార్చిన మహోన్నత పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించి, వి.జి. రామ్ జీ పేరు పెట్టడం ద్వారా బీజేపీ ప్రభుత్వం తన సంకుచిత మనస్తత్వాన్ని చాటుకుందని విమర్శించారు. 2004లో యూపీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత, గ్రామీణ నిరుద్యోగులను ఆకలి చావుల నుండి రక్షించాలని శ్రీమతి సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారు దృఢ సంకల్పంతో ఈ పథకాన్ని తెచ్చారని గుర్తు చేశారు.ధర్నాలో నర్సింహ రెడ్డి చేసిన ప్రధాన డిమాండ్లు: లి చారిత్రక నామకరణం: ఉపాధి హామీ పథకానికి వెంటనే తిరిగి 'మహాత్మా గాంధీ' పేరును చేర్చాలి. లి రాష్ట్రాల హక్కుల రక్షణ: నిధుల భారాన్ని రాష్ట్రాలపై మోపుతూ (10% నుండి 40% కి పెంచడం) తెచ్చిన నల్ల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి. లి ఫీల్డ్ అసిస్టెంట్ల భవిష్యత్తు: ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించి, ఉపాధికి హామీ ఇవ్వాలి.అఖిల భారత ఐఎన్‌టియుసి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి గారి ఆదేశాల మేరకు, కార్మికుల పక్షాన జాతీయ స్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రాల ఆర్థిక వనరులను దెబ్బతీస్తూ కేంద్రం చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని దుయ్యబట్టారు.ఈ మహా ధర్నాలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఐఎన్‌టియుసి నేతలు ఆర్.డి. చంద్రశేఖర్, నాగన్న గౌడ్, భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆదిల్ షరీఫ్, జలీల్ ఖాన్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి గౌడ్, మల్లేష్ గౌడ్ మరియు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన వేలాది మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అంతా నా ఇష్టం !





### యధా రాజా తథా ప్రజా!

### రామన్నపేట మండల అధికారులకు సిబ్బందిపై కమాండింగ్ లేదు

### దుబ్బాక గ్రామంలో ఏం జరుగుతుంది

### గ్రామపంచాయతీ ఆఫీసులో సెక్రటరీ జిపిఓ ఆర్ఐ నిర్ణయం

### కండ్లు మూసుకొని సంతకాలు పెట్టిన అధికారులు!



**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 3:**దుబ్బాక గ్రామంలో 150 సంవత్సరాల నుండి ఉన్న ఇంటిని హైదరాబాద్ లో హైడ్రా.. తరహాలో గ్రామాలలో... ప్రోహిబిటెడ్... అని..331 ఇండ్లని... ప్రభుత్వ ఇండ్లుగా...గ్రామ పంచాయతి లో నమోదు చేశారు ఇన్ని రోజులు గ్రామ కంఠం భూములుగా ఉన్నాయి... రేజిస్ట్రా ర్ అయి ఉన్న ఇండ్లని ఇప్పుడు... ప్రోహిబిటెడ్ లో పెట్టి ప్రభుత్వ ఇండ్లు గ చేసి సెక్రెటరీ.. తహసీల్దార్.. కలెక్టర్ సంతకాలతో. ఆన్లైన్ లో చేసారు దీని వల్ల కొనుగోలు.. అమ్మ కాలు.... జరుగవు.. లోన్ లు.. రావు కోర్టు కు జమీను నడవదు దీని వల్ల రైతు లు ఆటో డ్రైవర్ లు ఆటో లు ట్రాక్టర్ లు లోన్ లు రావు దాదాపు 150 సంవత్సరాల నుండి ఇంటి పన్ను కడుతున్నాం ఇప్పుడు ప్రోహిబిటెడ్ పెట్టడం ప్రజలు ఇంటి పై హక్కు కోల్పోయి.... నష్ట పోతున్నారు.... ఒకే బజార్ లో కొందరివి పట్టా కొందరివీ ప్రోహిబిటెడ్ పెట్టారు....కాబట్టి ఇట్టి సర్వే .. రి సర్వే... చేసి...న్యాయం చేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు... రెండవ రోజు గ్రామపంచాయతీ దగ్గర పెద్ద ఎత్తున గ్రామస్తులు ధర్నా నిర్వహించినారు అధికారులు మాత్రం తప్పు మాది కాదంటే మాది అని చెప్తూ ఉన్నారు ఒక్క అధికారి ఒక్క ఫైల్ పైన సంతకం చేయాలి అంటే ఒకటికి పది సార్లు ఆలోచించాల్సి వస్తుందినమ్మకంతో సంతకం పెడితే గ్రామ ప్రజల దృష్టిలో శత్రువుగా మారడం జరిగిందినేటికైనా అధికారులు వారు ఉద్యోగ జీవితాలతో ముడిపడి ఉన్న అంశం కావున సంతకం చేసేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి చేస్తే బాగుంటుంది అని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు తిరిగి తమ ఇండ్లను ప్రోహి బిటేడ్ నుండి తీసివేయాలని అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగినదిరామన్నపేటశోభ మాట్లాడుతూ సోమవారం రోజున స్థానిక తహసీల్దార్ లాల్ బహదూర్ శాస్త్రిని గ్రామానికి తీసుకువచ్చి సర్వేయర్ ద్వారా రీ సర్వే చేయించి ప్రతి వ్యక్తికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న పాలసీ అని తెలపడం జరిగింది


తొలి అక్షరం
మా అక్షరమే మీ ఆయుధంగా
E-PAPER www.tholiaksharam.com
తెలుగు దినపత్రిక

ఈ పాపం ఎవరిది?

● గ్రామ అధికారిదా! ● మండల అధికారిదా!
● పట్టాలు ఇచ్చిన ప్రభుత్వాన్నిదా!

**తొలి అక్షరం/రామన్నపేట జనవరి 2:** దుబ్బాక గ్రామంలో 150 సంవత్సరాల నుండి ఉన్న ఇంటిని హైదరాబాద్ లో హైడ్రా.. తరహాలో గ్రామాలలో... ప్రోహిబిటెడ్... అని..331 ఇండ్లని... ప్రభుత్వ ఇండ్లుగా...గ్రామ పంచాయతి లో నమోదు చేశారు ఇన్ని రోజులు గ్రామ కంఠం భూములుగా ఉన్నాయి... రేజిస్ట్రా ర్ అయి ఉన్న ఇండ్లని ఇప్పుడు... ప్రోహిబిటెడ్ లో పెట్టి ప్రభుత్వ ఇండ్లు గ చేసి సెక్రెటరీ.. తహసీల్దార్.. కలెక్టర్ సంతకాలతో. ఆన్లైన్ లో చేసారు దీని వల్ల కొనుగోలు.. అమ్మ కాలు.... జరుగవు.. లోన్ లు.. రావు కోర్టు కు జమీను నడవదు దీని వల్ల రైతు లు ఆటో డ్రైవర్ లు ఆటో లు ట్రాక్టర్ లు లోన్ లు రావు దాదాపు 150 సంవత్సరాల నుండి ఇంటి పన్ను కడుతున్నాం ఇప్పుడు ప్రోహిబిటెడ్ పెట్టడం ప్రజలు ఇంటి పై హక్కు కోల్పోయి.... నష్ట పోతున్నారు.... ఒకే బజార్ లో కొందరివి పట్టా కొందరివీ ప్రోహిబిటెడ్ పెట్టారు....కాబట్టి ఇట్టి సర్వే .. రి సర్వే... చేసి...న్యాయం చేయాలనీ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

www.tholiaksharam.com
03 Jan 2026 - Page 3

# గోనె సాల్మన్ రాజుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలి

## ● షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామిదాస్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** గోనె సాల్మన్ రాజు కు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామిదాస్ అన్నారు. శనివారం నాడు షాద్ నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాస్టర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి క్రైస్తవులు అంతా కలిసి పోరాడారని, మాకు ఇంకా తగిన గుర్తింపు రాలేదని తెలిపారు. గొనె సల్మాన్ రాజు జీవితం 1983 వ సంవత్సరం లో ఎన్ ఎస్ యు ఐ నగర ప్రధాన కార్యదర్శిగా ప్రారంభమైందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో ఉన్న అన్ని నియోజకవర్గ పాస్టర్ల ఫెలోషిప్ లు, క్రైస్తవ సంఘాలు గోనె సల్మాన్ రాజ్ పదవి కోసం ఏకగ్రీవంగా తీర్మానం చేశాయని వివరించారు.రానున్న రోజుల్లో క్రైస్తవ సంఘాలన్నీ కలిసి పెద్ద ఎత్తున సమావేశం నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తిమోతి, ప్రధాన కార్యదర్శి కృష్ణపాల్, గౌరవ అధ్యక్షులు జోసఫ్ అంజన్న,ఈశ్వరయ్య, అబ్రహం, రవి కుమార్,షాద్ నగర్ అసెంబ్లీ క్రిస్టియన్ మైనార్టీ కో ఆర్డినేటర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే

## - తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్‌జేపీసీ నాయకులు జనార్ధన్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ సామాజిక సంస్కర్త, కవయిత్రి. భర్త జ్యోతిరావు ఫూలేతో కలిసి 1848లో పూణేలో మొదటి బాలికల పాఠశాల ప్రారంభించి, స్త్రీ విద్య, సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం పోరాడారు, వితంతువుల పునర్వివాహాలకు మద్దతు ఇచ్చారు, కరువు, ప్లేగు సమయంలో సేవను గుర్తు చేశారు అదే విదంగా బాలికల విద్య కోసం కృషి చేశారు, పలు పాఠశాలలు స్థాపించారు.1852లో మహిళా సేవా మండల్ స్థాపించి, మహిళా చైతన్యం కోసం కృషి చేశారు.క్యాస్ట్ వ్యతిరేక పోరాటం: కుల వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, సత్యశోధక్ సమాజ్‌లో భాగమయ్యారనివితంతువుల కోసం: వితంతువుల పునర్వివాహాలు, అనాథ శిశువుల సంరక్షణ కోసం పోరాడారనికరువు, ప్లేగు సహాయం 1890ల నాటి కరువు, ప్లేగు సమయంలో పేదలకు, దళితులకు జోలె పట్టి విరాళాలు సేకరించి సేవ చేశారు, ప్లేగుతో బాధపడిన వారికి సేవ చేసి నిరంతరం అంటారని పేద ప్రజల కోసం పోరాటం చేసి తన జీవితాన్ని త్యాగం చేసిన సావిత్రిబాయి పూలే కు నివాళులు అర్పించడం జరిగిందని వారు అన్నారు. ఉపదేశ సంఘాల నాయకులు బి తిరుపతిరెడ్డి, నరసింహులు,మున్సిపల్ నాయకులు శ్రీను,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాసపల్లి మాజీ సర్పంచ్ జహీరా భీ మృతి బాధాకరం: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** కొందుర్గ్ మండలం ఉత్తరాసపల్లి మాజీ సర్పంచ్ జహీరా భీ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం రోజున కొందుర్గ్ మండలంలోని ఉత్తరాసపల్లి గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్ళి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను ఓదార్చారు మరియు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, ఆలీమ్ తదితరులు, స్థానికులు ఉన్నారు.

# తరతరాలకు తరగని అక్షర జ్ఞాన జ్యోతి సావిత్రి పూలే

**● ప్రిన్సిపల్ ప్రీతిచటాన్‌పల్లి బాలుర హాస్టల్‌లో సావిత్రి పూలే జయంతి వేడుకలు ● చదువుకు చేయూత విద్యార్థులకు సదర్ శ్రీను సహకారం**

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మండలం చటాన్‌పల్లి బాలుర హాస్టల్‌లో మహిళా విద్యా వేత్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ప్రిన్సిపాల్ ప్రీతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దాత, బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదర్ శ్రీను మాట్లాడుతూడసావిత్రి బాయి పూలే మహిళా విద్య కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె వేసిన బాటలోనే నేటి సమాజం ముందుకు సాగుతోందని అన్నారు. చదువే నిజమైన ఆయుధమని, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యను తమ భవిష్యత్తు నిర్మాణానికి బలమైన సాధనంగా మలుచుకోవాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనలో తమ వంతు సహకారం ఎప్పటికీ





ఉంటుందని హామీ ఇచ్చారు. క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ ప్రీతి మాట్లాడుతూ…సావిత్రి బాయి పూలే జీవితం ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్య ద్వారా సమానత్వం, సాధికారత సాధ్యమని ఆమె తన జీవితంతో నిరూపించారని తెలిపారు. విద్యార్థులు ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదివి సమాజంలో ఉన్నత స్థానం సాధించాలని సూచించారు. హాస్టల్ లో నెలకొన్న సమస్యలను తీర్చడం అభినందనీయమని ప్రశంసించారు. జాతీయ బీసీ సేన నియోజకవర్గ ఇన్చార్జి జయ శ్రీకాంత్ మాట్లాడుతూ….సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతికి జీవితాంతం అంకితమై పనిచేసిన మహనీయురాలని బీసీ సేన నియోజకవర్గ ఇన్చార్జి జయ శ్రీకాంత్ పేర్కొన్నారు. మహిళలు, దళితులు, బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న అన్యాయాలు, వివక్షను నిర్మూలించడమే లక్ష్యంగా ఆమె ఉద్యమాలు కొనసాగాయని ఆయన అన్నారు. అక్షరాస్యతే సామాజిక మార్పుకు పునాది అని నమ్మిన సావిత్రిబాయి పూలే, ఆ కాలంలో మహిళలకు విద్య అనవసరం అనే భావజాలానికి సవాలు విసిరి బాలికల పాఠశాలలను ప్రారంభించారని గుర్తుచేశారు. కుటుంబ సభ్యుల నుంచి, సమాజం నుంచి ఎన్నో అవమానాలు, అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగి, వేలాది మంది మహిళలకు వెలుగు నింపారని ఆమె కొనియాడారు. షాద్ నగర్ బిసి సేన నాయకులు, హాస్టల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి గూడలో పశువైద్య శిబిరం



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలం, లింగారెడ్డి గూడ గోపాలమిత్ర కేంద్రంలో డాక్టర్ జి విజయకుమార్ అసిస్టెంట్ డైరెక్టర్, డాక్టర్ కే సునీత మరియు డాక్టర్ ముక్కంటి రాజ్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరము నిర్వహించడం జరిగినది. ఈ యొక్క శిబిరంలో గర్భకోశ వ్యాధులు గల పశువులకు చికిత్స, ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ చేయడం జరిగినది. గ్రామ సర్పంచ్ ఎం సి ప్రవీణ్ కుమార్, డిప్యూటీ సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ వార్డు మెంబర్లు, మల్లేష్ యాదవ్ పాడి రైతులతోపాటు గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్, క్యాంపు సమన్వయకర్త ఎ. చంద్రయ్య, గోపాల మిత్రులైన జి లక్ష్మయ్య జి మహేష్ తోపాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది లక్ష్మీనరసింహ మరియు గ్రామస్తులు వెంకటేష్ గౌడ్, పాల్గొన్నారు.

# కుంటబడి పాఠశాలలో ఘనంగా రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**హాజరైన ఉప రవాణా శాఖ అధికారి వాసు, ఎంఈఓ మనోహర్‌రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో అవగాహన కలిగించిన ఉప రవాణా అధికారి వాసు**








**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని కుంటబడి (జెడ్పిహెచ్‌ఎస్) ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి (ఎంఈవో) మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, (ఆర్టీఏ)అధికారి వాసు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీఏ అధికారులు విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల కారణాలు, వాటి నివారణ చర్యలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన విధానం గురించి సవివరంగా వివరించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, రోడ్డును దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్ వినియోగించాలి, సిగ్నల్స్ పాటించాలి, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని విద్యార్థులకు స్పష్టంగా సూచించారు. ఎంఈఓ మనోహర్ మాట్లాడుతూ..చిన్న వయస్సులోనే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోడ్డు నియమాలను స్వయంగా పాటించడమే కాకుండా తమ తల్లిదండ్రులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల జీవితాలకు ఎంతో ఉపయోగకరమని, రోడ్డు భద్రతపై నిరంతరం శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన సందేహాలను ఆర్టీఏ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు నివృత్తి పరిచారు.

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు







## స్త్రీ విద్య -దేశ అభివృద్ధికి దోహదము

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల షాద్ నగర్ మహిళా సాధికారిక కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి వైస్ ప్రిన్సిపల్ పాలాది శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ స్త్రీ విద్య కుటుంబ అభివృద్ధికే కాకుండా దేశ అభివృద్ధికి దోహదపడుతుందని, భారతదేశంలో బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసిన మహిళ సావిత్రిబాయి పూలే బాలికలకు మరియు సమాజంలోని బహిష్కృత వర్గాలకు విద్యను అందించడంలో ఒక మార్గదర్శకురాలు అని అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా సాధికారత కమిటీ కన్వీనర్ డాక్టర్ జయ కాగడ మాట్లాడుతూ ఆమె భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా 1848లో పనిచేసింది సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమతిప్పని ధీశాలి ఆమె అని కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు డాక్టర్ రవి ప్రసాద్ గారు మాట్లాడుతూ ఆమె కేవలం నాలుగు సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు. ఆమె జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు అని చెప్పుకొచ్చారు. ఐ. క్యూ.ఏ. సి కోఆర్డినేటర్ దేవయ్య మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శ భావాలను విద్యార్థులందరూ పాటించాలని కోరుకున్నారు. పొలిటికల్ సైన్స్ అధ్యాపకురాలు శాంతి గారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు గురించి, ఆనాటి సామాజిక కట్టుబాట్లు గురించి, మరియు వాటినీ ధిక్కరించి మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అందరూ పాల్గొని సావిత్రిబాయి పూలే గురించి ఆమె చేసిన కృషి గురించి మాట్లాడి ఆమెని మార్గదర్శకురాలిగా ఎంచుకుంటామని విద్యార్థులందరూ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కే అనురాధ, తెలుగు అధ్యాపకురాలు కృష్ణవేణి, ఆంగ్ల అధ్యాపకురాలు అరుణ, చామంతి, సెరికల్చర్ అధ్యాపకురాలు సుస్మిత, జువాలజీ అధ్యాపకులు నాగలింగం, హిస్టరీ అధ్యాపకులు సందీప్, కంప్యూటర్ అధ్యాపకులు యాదగిరి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే: కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జనవరి 3:** సామాజిక విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే అని కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రం శ్రీ సాయి దత్త ఒకేషనల్ కళాశాల నందు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని సెమినార్ సావిత్రిబాయి జీవితం సామాజిక న్యాయంలిఅంశంపై ముఖ్య వక్తగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మూడు వేల ఏండ్ల మను స్మృతి మానసిక విషచట్టాల మాటున. దేశంలో మెజార్టీ ప్రజలకు సకల హక్కులు నిషేధం. ద్వితీయ శ్రేణి పౌరురాలుగా అణిచివేతకు గురైన ఓ మహిళ .నాగరికపు సమాజాన్ని నిర్మించడానికి నానా కష్టాలు అవమానాలు భరించింది. అని అన్నారు మనుషులందరూ సమానులే అని చాటడానికి తన జీవితాంతం కృషి చేసింది శూద్రులు మహిళలకు అశ్రుశులకు విద్య అనే ఆయుధాన్ని అందించింది ఆమె నాటి చీకటి సమాజానికి వెలుగు దివిటి అందించింది ఆమె వీరవనిత సామాజిక విప్లవ మాతృమూర్తి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రిబాయి పూలే. కృషిని సరస్వతి దేవి దయగా మార్చేస్తున్న మనువాదపు కుతంత్రాలకు చేదించాల్సిన అవసరం ఉంది .వేల ఏండ్లుగా శూద్రులు అశ్రుశులకు మహిళలు చూడవా కూడదు చదువు వినకూడదని కఠిన విషమ షరతులు నూటికి 90 శాతం మందిని నిరక్షరాస్యులుగా అనాగరిక సమాజంలో వదిలేసింది అన్నారుసావిత్రిబాయి పూలే లక్ష్యాలు ఆశయాలు పాలకులు ఆచరించాలనుకుంటే అందరికి సమాన విద్యను అందించే విధంగా ప్రయత్నాలు సాగించాలి సావిత్రిబాయి పూలే ఏ సామాజిక విప్లవాత్మక మార్పుల కోసం పరితపించారు ఆ లక్ష్యం నేటికీ నెరవేర్చబడలేదు ఆమె చూపిన మార్గం సామాజిక వాదులకు ఒక సవాలు గాని మిగిలింది అని అన్నారు. ఈ కార్యక్రమంలోకెవిపిఎస్ జిల్లానాయకులు దైద సురేంద్రనాథ్ అధ్యక్ష వర్గంగా జరిగిన కార్యక్రమంలో చేపూరి గణేష్ టీచర్లు సుధారాణి పావని శివ విద్యార్థులు అఖిల సుదీర్ఘ రక్షణ ప్రశాంత్ నాగేష్ సాగర్ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలికట్ట ఎంపీపీ పాఠశాలలో ఘనంగా సావిత్రి పూలే జయంతి వేడుకలు

**నూతన పాలకవర్గానికి ఘన సత్కారం చేసిన ప్రిన్సిపల్ సక్కుబాయి విద్యకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలి:ప్రిన్సిపల్ సక్కుబాయి**

**పాఠశాల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తాం: గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరని బుడ్డా నరసింహ స్పష్టం**





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** ఫరూఖ్‌నగర్ మండలం ఎలి కట్ట గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరని బుడ్డా నరసింహులు, ఉప సర్పంచ్ జి అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సక్కుబాయి మాట్లాడుతూ…విద్యకు మొదటి ప్రాధాన్యత కల్పించినప్పుడే గ్రామ భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల లోపాలు, విద్యార్థుల అవసరాలను పాలకవర్గం దృష్టికి తీసుకువెళ్లి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా సహకరించాలని కోరారు. సావిత్రిబాయి పూలే బాలిక విద్య, మహిళా సాధికారత కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టి, విద్య ద్వారా సమాజ మార్పుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులను, గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరని, బుడ్డా నరసింహులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరని బుడ్డ నరసింహ గారు మాట్లాడుతూడ గ్రామ అభివృద్ధితో పాటు విద్యాభివృద్ధికి తాము ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన అన్ని విధాలుగా సహకారం అందిస్తామని, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు పాలకవర్గం కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, ఉపాధ్యాయురాలు కృష్ణమ్మ, రజిత, రేణుకా దేవి, మాలతి, స్వప్న ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, మోహన్ బాబు మరియు ఉప సర్పంచ్ గుడ్డోళ్ల అభినవ్, (వార్డు సభ్యులు మంగలి శ్రీశైలం, పిట్టల కళమ్మ, గోనెల రాము, గుల్లే ప్రమీల మరియు (అంగన్వాడి టీచర్స్ రంగమ్మ, రోజమ్మా) మరియు గుల్లే కృష్ణయ్య, ముత్యాల రాములు, ఎంకన్నోల గిరి, గుడ్డోల యాదగిరి, నీరటి జగదీష్, ఎండీ యూసుఫ్, పిట్టల బోనయ్య, వడ్డే యాదయ్య, జే.నరసింహ, జంగం లింగం, గడ్డమీది నవీన్ కుమార్, కావలి నరేష్, కావలి రాజేష్, పిట్టల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లివర్ ఇన్ఫెక్షన్‌తో యువకుడి పోరాటం

- ఆదుకోవాలని వేడుకోలు



**తొలి అక్షరం/మాడుగులపల్లి,జనవరి3:** నిండు నూరేళ్లూ వర్ధిల్లాల్సిన ఆ యువకుడు ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడు.కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రి మంచం పట్టడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది.నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం గండ్రవారిగూడెం గ్రామానికి చెందిన కంచర్ల సూర్యనారాయణ రెడ్డి (సురేష్ రెడ్డి - 28) గత వారం రోజులుగా లివర్ ఇన్ఫెక్షన్, బ్లడ్ ఇన్ఫెక్షన్,తీవ్రమైన కామెర్లతో బాధపడుతున్నారు. ప్రస్తుతం ఆయన సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నారు.చికిత్స కోసం సుమారు 10 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు.సురేష్ రెడ్డిది అత్యంత పేద కుటుంబం. ఆయనకు రెండు నెలల పసికందు, రెండేళ్ల కుమార్తె ఉన్నారు.తండ్రి ఆరోగ్యం విషమించడంతో ఆ పసిపిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. **దాతలకు విన్నపం:**మన ఊరి వాడు.. మన కళ్ల ముందే పెరిగిన యువకుడు.. ప్రాణాపాయంలో ఉన్నాడని తెలిసి ఊరుకోలేం.శక్తివంచన లేకుండా సహాయం చేసి ఆ కుటుంబాన్ని నిలబెడదాం అని గ్రామస్థులు కోరుతున్నారు.దాతలు తమ వంతు సాయాన్ని ఈ క్రింది నంబర్లకు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా పంపాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. 9441437568 (కంచర్ల మల్లికార్జున్ రెడ్డి), 9885886056 (చింతకుంట్ల ప్రవీణ్ రెడ్డి), 9848388056 (కర్ర శ్రీనివాస్ రెడ్డి) మీరు చేసే చిన్న సాయం ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది.

# సిపిఐ పార్టీ 100 ఏళ్ల సంబరాలు కార్మికులు కర్షకులు రైతులు ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలి రండి- చలో ఖమ్మం

**బహిరంగ సభ విజయవంతం కోసం జీపు యాత్రను నిర్వహించిన సిపిఐ షాద్నగర్ నియోజకవర్గ పార్టీ**

**షాద్ నగర్‌లో స్వాగతం పలికినా ఫరూక్నగర్ మండల్ కౌన్సిల్ నాయకులు**

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన సీపీఐ పార్టీ సర్పంచ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను**




**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించింది 2025 డిసెంబర్ 26 నాటికి భారత గడ్డపై సిపిఐ పార్టీకి వందేళ్లు అవుతున్నది ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది వార్షికోత్సవాలు జరుగుతున్నాయి అందులో భాగంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ఇంటికో మనిషి ఊరుకో బండి ఖమ్మం రండి అనే కార్యక్రమాన్ని సిపిఐ చేపట్టింది ఈరోజు కొత్తూరు మండలం ఇనుమల్ నర్వ గ్రామంలో జీపు యాత్ర కార్యక్రమాన్ని చేపట్టింది ఈ కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బుద్ధుల జంగయ్య ప్రారంభించారు షాద్నగర్ లో శ్రీను గారు మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భారతదేశంలో అనేక ఉద్యమాలకు ఊపిరి పోసిన పార్టీగా చరిత్ర సృష్టించిన ఎర్రజెండా నాటి రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వాముల ఆగడాలు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడిన ఎర్రజెండా ప్రజలకు అండగా పోరాడిన పార్టీగా ఘనమైన చరిత్ర గలిగిన సిపిఐ పార్టీని ప్రజలు వందేళ్లుగా భారత నేలపై తెలుగు రాష్ట్రాల నేలపై కాపాడిన ప్రజలకు సిపిఐ కార్యకర్తలకు శ్రేణులకు ఆయన విప్లవ అభినందనలు తెలియజేశారు నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి బాటలు వేసిన పార్టీ సిపిఐ పార్టీ ఆ పోరాటంలో లక్షలాది ఎకరాలను పేదలకు పంచి వేల గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులది ఆ సాయుధ పోరాట ఉద్యమంలో వేలాదిమంది కమ్యూనిస్టులు అమరులై ప్రాణ త్యాగం చేశారని ఆయన కొనియాడారు జనవరి 18న జరిగే బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ ఫరూక్నగర్ మండల కార్యదర్శి లింగం నాయక్ ఏఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహాన్ సీపీఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సప్పగూడలో ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు

**గ్రామ సర్పంచ్ రాజేశ్వరి శ్రీనివాస్**





**తొలి అక్షరం/నందిగామ,జనవరి03:** ఆధునిక భారత తొలి మహిళ టీచర్ విద్యావంతురాలు మహిళల విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన ఘనత మన సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో శనివారం నాడు ప్రాథమిక ఉన్నత పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయులు పర్వీన్ బేగం ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గ్రామ ఉప సర్పంచ్ అప్పల సిద్దయ్య గ్రామ పాలక వర్గ సభ్యులు అంగన్వాడి టీచర్లు పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి







**ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా నిలిచిన సావిత్రి బాయి పూలే**

**సావిత్రిబాయి పూలేకు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**తొలి అక్షరం/రంగారెడ్డి,జనవరి 03:** విద్యార్థులకు విద్యా బోధనతో పాటు సామాజిక రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి,సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,,, సావిత్రి బాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని,దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని,మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు.మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు.19వ శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు పూలే విశేష కృషి చేయగా,ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు.ఆమె స్ఫూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలన్నారు.జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్యవివాహాలను చేస్తున్నారని,సామాజిక రుగ్మతులను రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు.బాలికలు ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు.ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధనను అందించి ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని,అందుకు మీరంతా కృషి చేయాలని,నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా ఎంపికైన మీరంత ఇంకా బాధ్యతతో విద్యను అందించాలని అన్నారు.అనంతరం ఎంపిక చేసిన 13 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ శాలువా, పూలమాలతో సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొర్ల కాపర్లను ప్రభుత్వ ఆదుకోవాలి: వెల్జాల్ సర్పంచి వానరాసి రాములమ్మ వేంకటేష్



**తొలి అక్షరం/తలకొండపల్లి,జనవరి 03:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో గొర్రెలు, మేకలకు పశుసంవర్ధక శాఖ వైద్యులు డా. ఉమాకాంత్ ఆధ్వర్యంలో చేపట్టిన నటల నివారణ మందుల పంపిణీని వెల్ జాల్ గ్రామ సర్పంచ్ వానరాసి రాములమ్మ వేంకటేష్ ప్రారంభించారు. యాదవ సంఘం సభ్యులు, పశు వైద్యులు కాంపౌండర్ పర్వీన్ సుల్తానా తో కలిసి గొర్రెలకు నట్టల నివారణ మందులను సర్పంచ్ వానరాసి రాములమ్మ వేశారు. వెల్జాల్ లో 14 మందలలో 1976 గోర్లు ఉన్నాయని, వెల్జాల్ ఉప పశు వైద్యశాల పరిధిలో 12000 వేల జీవాలు ఉన్నాయని సర్పంచి తెలిపారు. కులవృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న గొర్రెల కాపరులను ఆదుకోవాలని సర్పంచ్ రాములమ్మ ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కాపారులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వానరాసి వెంకటేష్, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, విజయ్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్స్ సభ్యుడు ముజ్జుబుర్ రెహమాన్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు ఏ. నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు వి. శేఖర్ యాదవ్, జి. శ్రీరామ్ యాదవ్, ఎండి సుభాన్, డి. శ్రీశైలం, డి.గణేష్, మస్కా వెంకటయ్య, బుచ్చయ్య, పీ. రాజు, పెంటయ్యగౌడ్, ఎండీ గౌస్, కృష్ణ యాదవ్,మల్లేష్ యాదవ్, తిరుపతి యాదవ్, చంద్రయ్యయాదవ్, చంద్రశేఖర్,శ్రీను యాదవ్, ప్రశాంత్, వంశీ పాల్గొన్నారు.

# ఓం శ్రీ యంగల్ కులదైవమే శరణమయ్యప్ప అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమని వైభవంగా ఏర్పాటు చేశారు,గౌరవ శాసనమండలి సభ్యులు నాగరకుంట నవీన్ రెడ్డి.ఈ అన్న ప్రసాద కార్యక్రమానికి మొదల్లగూడ మాజీ సర్పంచ్ శ్రీమతి నాగరకుంట ఉమా ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులు హాజరై అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి కుటుంబసభ్యుల తో పాటు పిన్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,కాట సుదీర్,ఆవుల శ్రీకాంత్,సాయి వరుణ్,స్వాతి గ్రాఫిక్స్ నరేందర్,ఏదేలిశ్రీను, మరియు శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రేటికల్ నందీశ్వర్,కోశాధికారి దాస క్రిష్ణయ్య,చింటూ ( ప్రతాప్ రెడ్డి ),అంతటి కోటిలింగం స్వామి,ఎలగని వెంకటేష్ గౌడ్ స్వామి,రేణుకుంట్ల రాజేష్ స్వామి,ఇంవ్ శ్రీను స్వామి,గోలేపు రాఘవేందర్. చరణ్,కీర్తన్ రెడ్డిస్వామి,ప్రణయ్ స్వామి,నరేష్ స్వామి,కార్తీక్ స్వామి,రవి గౌడ్ స్వామి, గడ్డమిది జంగయ్య,పాండు,నగేష్,మేనేజర్ రాజగోపాల్,తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్రమంలో పాల్గొన్నా రు. **స్వాములకు ఇరుముడులు** ..ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడులు కట్టడం జరిగింది.శ్రీ పందల రాజ కుమారుని దర్శనానికి ప్రయాణించేలా శ్రీశ్రీశ్రీ గిరీష్ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యములో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు,స్వాములు విజయ్ స్వామి,రాజేష్ స్వామి, అరుణ్ స్వామి, శ్రీకాంత్ స్వామి,బాబు స్వామి,తదితరులు శబరిమలకు ప్రయాణమయ్యారు.

# సావిత్రిభాయి పూలె సేవలు త్యాగాలు చిరస్మరణీయం: ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి టీ. మనోహర్



**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** ఫరూఖ్ నగర్ మండల విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి టి. మనోహర్ ఏర్పాటు చేసిన సావిత్రి భాయిపూలే 195వ జయంతి కార్యక్రమములో 'మండలములోని మహిళా ఉపాధ్యాయునిలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సావిత్రిభాయి పూరె జీవితము ఆనాటి సమాజములో వారు చేసిన సేవలు, త్యాగాలు గురించి పాల్గొన్న వక్తలు మాట్లాడం జరిగింది. వారి స్ఫూర్తిని ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని వివక్షతలు లేని సమాజం కోసం మీరంతా పాటు పడాలని విద్యాధికారి టి. మనోహర్ సందేశం ఇవ్వడం జరిగింది. ఈ కారక్రమములో పాల్గొన్న ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మనళిని, బిబిఎం రాజు, లక్ష్మీదేవమ్మ, మేఘ బాయి సంఘ బాధ్యులు మండల ఉపాధ్యాయులు సురెందర్, మండలంలోని మహిళా ఉపాధ్యాయు అందరు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు శీతాకాల క్యాంపును ప్రారంభం

**తొలి అక్షరం/షాద్ నగర్, జనవరి 03:** షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శీతాకాల క్యాంపును మండల పరిధిలోని అన్నారం గ్రామంలో శనివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పలాది శ్రీనివాసులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్. రవి ప్రసాద్, గ్రామ సర్పంచ్ సి.లావణ్య, పంచాయతీ సెక్రటరీ రాఘవేంద్ర, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ఎస్. రంగా రెడ్డి, పలువురు అధ్యాపకులు, గ్రామ పెద్దలు, 50 మంది ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు. సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. 50 మంది విద్యార్థులు గ్రామంలో స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిశుభ్రత పై వివరించారు. వారం రోజులపాటు గ్రామ పరిధిలోని వివిధ విభాగాలను ఎంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సి.లావణ్య కళాశాల మహిళా అధ్యాపకులను సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా శాలువాలతో సత్కరించారు.



# మహిళా జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే

- పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్పెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రి పూలే జయంతి వేడుకలు







**తొలి అక్షరం/కొత్తూర్,జనవరి 03:** అణగారిన మహిళల జీవితాలకు అక్షర చుక్కాని సావిత్రిబాయి పూలే అని పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు.శనివారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా విద్యా వేత్త సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు జిహెచ్ఎం రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ హాజరై సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సావిత్రి బాయి పూలే మహిళా విద్య కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె వేసిన బాటలోనే నేటి సమాజం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. చదువే నిజమైన ఆయుధమని, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు విద్యను తమ భవిష్యత్తు నిర్మాణానికి బలమైన సాధనంగా మలుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సరోజ,ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలికట్ట ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**పాఠశాల మహిళా ఉపాధ్యాయురాల్లకు ఘనంగా సన్మానం**

**సన్మానించిన సర్పంచ్ నవకిరణి, ఉప సర్పంచ్ అభినవ్**






**తొలి అక్షరం/ఫరూఖ్ నగర్, జనవరి 03:** ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎలికట్ట ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఎలికట్ట గ్రామ సర్పంచ్ నవకిరణి డిప్యూటీ సర్పంచి జి. అభినవ్ తదితరులు ఘనంగా పూలమాలలతో సత్కరించి శాలువాలు కప్పి సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సావిత్రి బాయి పూలెను స్మరించుకుంటూ భారతదేశంలోని బడుగు బలహీన వర్గాలకు అక్షరాన్ని అందించి వితంతువులు, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు ప్రారంభించి సమాజంలోని అసమానతలపై పోరాడి, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు విద్య అందించడానికి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నారని, విద్యను అందించడం కోసం పోరాటమే చేసిందని, మనమందరం సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సక్కుబాయి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్

**శ్రీ చైతన్య స్కూల్ సంస్థల ఫౌండర్ డాక్టర్ బి ఎస్ రావు జ్ఞాపకార్థంగా**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** నాచారంలో జోనల్ స్పోర్ట్స్ మీట్ - 2025 ను ఘనంగా నిర్వహించారు. పిల్లలు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్స్ కోరిక మేరకు, శ్రీ చైతన్య విద్యా సంస్థల ఫౌండర్ డా బి.ఎస్ రావు జ్ఞాపకార్థంగాను నారాయణ గూడ జోన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 30వ తేదీన న జోనల్ స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు జే సుబ్రమణ్యం ( చెస్ ప్లేయర్) ముఖ్య అతిధి గా విచ్చేసి క్రీడల ప్రాధాన్య తను తెలుపుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించారు. ఈ




పోటీలలో తార్నాక, హబ్సిగూడ, బర్కత్ పుర, నల్లకుంట కో ఐపిఎల్ నాచారం సీబీఎస్సీ మేడిపల్లి, హిమాయత్ నగర్ శాఖల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన క్రీడాకారులకు నారాయణగూడ ఏ.జి.ఎమ్ నూర్ మహ్మద్ ఆలీ, ఆర్ ఐ వెంకట్ ,అఖిల భారత శారీరక విద్యా విభాగం రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ బహుమతులను, సర్టిఫికెట్ లను అందజేసి విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపల్స్ప్రశాంతి తార్నాక బ్రాంచ్, భాగ్యలక్ష్మి హబ్సిగూడ బ్రాంచ్, శరణ్ జ్యోతి నాచారం సీబీఎస్సీ, మీనా హిమాయత్ నగర్, అనంతారాం మేడిపల్లి, వెంకటరమణ నల్లకుంట సీఓ ఐపీఎల్ , మాధవి బర్కత్పుర , వెంకటరమణ నాచారం సీబీఎస్సీ ,నారాయణగూడ జోనల్ కో ఆర్డినేటర్స్, , జోనల్ పి.ఈ .టి లు తదితరులు పాల్గొన్నారు.

# “లాలగూడ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు“

**వేడుకల్లో పాల్గొన్న సిఐ కే. రఘుబాబు, డి ఐ ఎన్ .రామకృష్ణ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జనవరి 3:** లాలగూడ పోలీస్ స్టేషన్‌లో నూతన సంవత్సరం 2026 సందర్భంగా ఆహ్లాదభరితంగా వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఎంవీఎస్ లా ఛాంబర్స్ నిర్వహించగా, స్థానిక న్యాయవాది అడ్వకేట్ ముహమ్మద్ షాహిద్ అలీ మరియు వారి తండ్రి, తెలంగాణ టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్ మరియు కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ మసూద్ అలీ ఆధ్వర్యంలో జరిగింది.వేడుకల్లో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సీఐ కె.రఘు బాబు, డీఐ ఎన్.రామకృష్ణ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. తరువాత అందరూ ఆత్మీయంగా కూర్చొని రుచికరమైన బిర్యానీని ఆరగించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సీఐ రఘు బాబు గారు, కొత్త సంవత్సరంలో “నేరరహిత సమాజం మా మోటో“ అని పేర్కొన్నారు. డీఐ రామకృష్ణ గారు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.న్యాయం మరియు భద్రతా రక్షకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ వేడుక నిర్వహించినట్టు ఎంవీఎస్ లా ఛాంబర్స్ తెలిపింది

# ఖాదిమానే మిల్లత్‌కు అండగా తోడ్పాటునందిస్తాం...









**- వితంతువులకు పెన్షన్లు, పేదలకు బ్లాకెంట్లను పంపిణీ చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**


**- ఖాదిమానే మిల్లత్ 2026 క్యాలెండర్ (కాలమాని) ఆవిష్కరణ**

**తొలి అక్షరం/కరీంనగర్,జనవరి03:**నగరంలోని ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ అయినటువంటి ఖాదిమానే మిల్లత్ కరీంనగర్ కు అండగా ఉండి రాష్ట్ర ప్రభుత్వం తరపున తోడ్పాటునందిస్తామని, ఖాదిమానే మిల్లత్ సంస్థ కరీంనగర్ వేదికగా కుల, మతాలకతీతంగా చేస్తున్న సేవలు అభినందనీయమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని రాజీవ్ చౌక్ లో గల అస్లమీ సిటీ సెంటర్ కాంప్లెక్స్ లో ఖాది మానే మిల్లత్ కార్యాలయంలో వితంతువులకు పెన్షన్లు పేదలకు చలి బ్లాన్కెట్లను పంపిణీ చేసిన అనంతరం సంస్థ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా చలికాలం పేదలకు బ్లాంకెట్లను పంపిణీ, దివంగత సమద్ నవాబ్ స్వంత డబ్బుతో, తన తల్లి పేరిట జ్ఞాపకార్థంగా గత కొద్ది సంవత్సరాల నుండి ప్రతి ఏటా పేదలకు చలికాలం దృష్ట్యా బ్లాంకెట్ల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఆయన భౌతికంగా లేకున్నా ఆయన కుమారుడు సంస్థ తరపున బాధ్యతలు చేపట్టి నవాబ్ భాయి ఆశయ సాధనకు కృషి చేయడం సంతోషదయకమన్నారు. ఖాదిమానే మిల్లత్ సేవా సంస్థ ద్వారా పేద రోగులకు వైద్య సదుపాయం, ప్రతినెల వితంతువులకు పెన్షన్లు, నిరుపేద ఖైదీలను జైలు నుంచి విడిపించడానికి న్యాయ సహాయం, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివే నిరుపేద విద్యార్థులకు విద్యాపరమైన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్, పలకలు, బ్యాగులు వంటివి సమకూర్చడం, అనాధల అంత్యక్రియలకు ఏర్పాటు చేయడం, పేదలు తమ కాళ్లపై నిలబడి బ్రతికేలా వారి జీవనోపాధి కోసం ఉచితంగా టైలరింగ్ సెంటర్ ఏర్పాటు, పేద, మధ్యతరగతి వ్యాపారుల కోసం వడ్డీ లేని రుణాలను అందించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. ఖాదిమానే మిల్లత్ కు ప్రభుత్వ పరంగా తగిన గుర్తింపును ఇచ్చి సంస్థ కార్యకలాపాలు విస్తరణ కోసం తన వంతు శక్తివంచన లేకుండా సాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఖాధిమానే మిల్లత్ సంస్థ అధ్యక్షుడు మహమ్మద్ అంజదుల్లా బేగ్, ఫసి, ఖురేషి, సమద్ నవాబ్ కుమారులు, అబ్దుల్ అహద్ నవీద్, అబ్దుల్ అలీం నవాజ్, సోదరులు సలీం సాజిద్, సాలార్ వాజిద్, ఆఫ్రిది తదితరులు పాల్గొన్నారు.

# సభకురారు స్పందించరు

**పోరాడాల్సిన అసెంబ్లీ సభ వాకౌట్ చేయడంపై మండిపడ్డ టీడీపీ నేత వాసిరెడ్డి భాస్కరరావు**

**తొలి అక్షరం/ఖమ్మం, జనవరి 3 :** తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో టిఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి భాస్కర రావు, విలేకరులతో మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల తరపున అసెంబ్లీలో మాట్లాడమని ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే 4 కోట్ల ప్రజల ఆశలపై నీళ్ళు చల్లి అసెంబ్లీ వాకౌట్ చేయడంపై బిఆర్ఎస్ పార్టీ నాయకుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా నేను లేస్తే ఒకలెక్క అంటూ ఫామ్ హౌజ్ లో విలేకరుల సమావేశం పెట్టడం ఏంటి, దేనికి భయపడుతున్నారని అంటూ మైకు పడితే చాలు చంద్రబాబు జపం చేస్తూ మళ్లీ తెలంగాణలో తెలంగాణ సెంటిమెంట్ రాజేసీ మాయ మాటలతో తెలంగాణ ప్రజలను మళ్లీ రెచ్చగొడుతూ తమ పార్టీని బ్రతికించుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు, కృష్ణానది జలాల పంపిణీ, నీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ నీళ్లు చంద్రబాబుకు దోచిపెడుతుండనీ, చంద్రబాబు శిష్యుడని చంద్రబాబు పాలన నడుస్తుందని తెలుగుదేశంపార్టీపై అక్కస్సుతో ప్రజలను పక్కదోవ పట్టిచ్చే విధంగా ఫామ్ హౌస్ లో చెప్పడం కాదు, అసెంబ్లీకి వచ్చి సభలో 4 కోట్ల తెలంగాణ ప్రజలకు వివరణ ఇవ్వాల్సిన అవకాశం వచ్చినప్పుడు సమాధానం చెప్పాల్సింది పోయి అసెంబ్లీకి రాకుండా మీ నాయకులు కేటీఆర్, హరీష్ రావు లు, సభను వాకౌట్ చేసి ఎందుకు పారిపోయారని అని ప్రశ్నించారు. మీరు కాదా జగన్ తో దోస్తీ కట్టి ఆంధ్రాని బాగు చేస్తా అంటూ తిరిగింది. రోజా ఇంట్లో తిన్న చేపల పులుసు తెలంగాణ ప్రజలకు వాసన వస్తూనే ఉంది అని ఎద్దేవా చేశారు. తమ కుటుంబం మొత్తం దోపిడీ చేయనప్పుడు అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత మీకు లేదా అని గుర్తు చేశారు. కెసిఆర్ నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీకి వెళ్లి ప్రసంగించాలని అన్నారు. మీ కూతురు కవిత సభకు వచ్చి సమాధానం చెప్పాలని రాకుంటే మీ పార్టీని దేవుడు కూడా కాపాడలేడని అన్నారుగా నిజంగానే తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. మీ తప్పులను ఒక్కొక్కటిగా మీ కూతురే బహిర్గతం చేస్తుంది. ఇక తెలంగాణలో మీ పార్టీ మనుగడ ఉండదని అన్నారు. చంద్రబాబు పై




తెలుగుదేశంపార్టీ పై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని బూటకపు ఆరోపణలు మానుకొని ప్రతిపక్ష హోదా నిలుపుకొని సభలో మాట్లాడి ప్రభుత్వంతో పనిచేయించుకోవాలని అన్నారు. లేకుంటే తెలంగాణలో మీ పార్టీ లేకుండా పోయేది ఖాయమని అన్నారు.